**నగర పాలక సంస్థ, గుంటూరు**

**పత్రికా ప్రకటన**

తేది: 18-7-2025

స్వచ్ఛ సర్వేక్షణ్ లో గుంటూరు నగరపాలక సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధంగా జాతీయ స్థాయిలో అత్యుత్తమ అవార్డ్ లను సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో గుంటూరు నగరానికి అత్యుత్తమ అవార్డ్ వచ్చిన సందర్భంగా శుక్రవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసులు కలెక్టర్ ని క్యాంప్ కార్యాలయంలో కలిసి వారి చేతుల మీదుగా అవార్డ్, మెమోంటోలను అందుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ సర్వేక్షణ్ అవార్డ్ ల్లోగుంటూరు నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ 2024–25లో దేశంలోని 23 నగరాల్లో ఒకటిగా నిల్వడం అభినందయనీయమన్నారు. జాతీయ స్థాయిలో గుంటూరు అవార్డ్ సాధించడంలో మేయర్, కమిషనర్ ల మార్గదర్శనంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజారోగ్య కార్మికుల సమిష్టి కృషి ప్రదానమైనదని  పేర్కొన్నారు. ప్రస్తుతం అందిన అవార్డ్ రానున్న కాలంలో నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యాన్ని, ఆరోగ్యకరమైన వాతావరణంను అందించడానికి మరింత ప్రోత్సహంగా ఉంటుందన్నారు. అనంతరం ఒక జిల్లా - ఒక ఉత్పత్తి కేతగిరిలో గుంటూరు మిర్చికి జాతీయ స్థాయిలో లభించిన అవార్డ్ ని అందుకున్న జిల్లా కలెక్టర్ కు కమిషనర్, అదనపు కమిషనర్లు అభినందనలు తెలిపారు.